
# నా జీవితమే ఒక కథ



డా॥ చంద్రిక

"ఏంటారు అపోహ పడుతున్నారు నన్ను అపార్థం చేసుకోకండి" దీనంగా అంది కవిత

"ఏ అపోహ! నా కళ్ళతో నేను చూసిన దానిని కాదంటావా?" డి. ఎస్. పి. కూతురు శశిరేఖ దాదాపు అరుస్తోంది.

ఆమె కేకలకు ఆ వార్డులో పనిచేస్తున్న వాళ్ళంతా పోగయ్యారు.

"ఏమిటి ఏమయింది?" డా. రాజారావు వస్తూనే అడిగాడు.

"చూశారా డాక్టరుగారూ! యిది నా భర్తతో సరాగాలు ఆడుతుండటం నా కళ్ళారా చూశాను" సభ్యతా సంస్కారాలను వదిలేసి సాటి స్త్రీని దోషిలా చూపించింది శశిరేఖ. డాక్టరు రాజారావు కవితకేసి, శశిరేఖ భర్త రామూకేసి చూశాడు రామూ నిశ్శబ్దంగా కళ్ళు మూసుకుని [illegible] పడుకుని వున్నాడు.

కవిత బుగ్గ కందిపోయి, ఆమె తల అవమాన భారంతో వంగిపోయి వున్నాయి. యింత అందమైన [illegible] అంగనాడు, పెద్ద హోదాలోవున్న తనని ఛీత్కరించింది. ఎంతోమంది అమ్మాయిలు తనంటే పడి ఛస్తారు కాని కవిత లొంగిపోలేదు తనకి. అలాంటి కవిత సామాన్యంగా వున్న రాముతో సరసాలాడిందంటే నమ్మలేక పోతున్నాడు. అయినా అదను దొరికింది కదా అని ఆమెమీద పగ తీర్చుకుందామనే దుర్బుద్ధి పుట్టింది అతనికి మామూలు మగవాడికి మల్లేనే.

సాధారణంగా మగవాడు తనకు లొంగని స్త్రీమీద కత్తికట్టి ఆమెను నాశనం చేయటానికి ప్రయత్నిస్తాడు. కాని అతని అంతరాత్మకు అటువంటి స్త్రీమీద సదభిప్రాయం వుంటుంది. మగవాడు తనకు లొంగిన స్త్రీకి అనేక విధాలుగా ఆమెకు సహాయపడ్తాడు కాని ఆమెమీద సదభిప్రాయం వుండదు.

"యిగామె మీద కేసు పెట్టాలి డాక్టర్" డి. ఎస్. పి కూతురు లాగానే మాట్లాడింది శశిరేఖ.

ఆ సమయంలో రామూమీద కోపం వచ్చింది కవితకు. తనూ రామూ ప్రేమించుకొన్నారు. కాని పెళ్ళి చేసుకోలేకపోయారు. అందుకు కారణాలు సాధారణంగా అన్ని ప్రేమ కథల్లో వుండే లాంటివే. అతని చెల్లెళ్ళ పెళ్ళి చేయాలి అంటే అతను నాగా కట్నం తీసుకోవాలి. అది తనవాళ్ళు యివ్వలేరు. కుటుంబం కోసం త్యాగం చేయాల్సి వచ్చింది. ఏమీ అనుకోకు కవీ! అన్నాడు అన్యాయం. ఆ తరువాత ఏడేళ్ళకు యిప్పుడు యిక్కడ అతన్ని పేషెంటుగా తను, తనని నర్సుగా అతను చూసుకోవటం తటస్థించింది. యివేళ తనకు స్పెషల్ వార్డులో డ్యూటీ పడటంతో యిక్కడ రామూని చూడటం జరిగింది. తనని చూడగానే 'కవి' వుద్వేగంగా పిలిచాడు రామూ. అతని ఆ పిలుపు 'ఏదో' అయిపోతుంటుంది తనకు 'యిన్నాళ్ళనుండీ ఎంత బాధ పడుతున్నానో ఎంత దురదృష్టవంతుణ్ణి నిన్ను వదులుకున్న నేను' అంటూ అతను తలని తన గుండెలకానించాడు.

"రామూ బాధపడ ప్రయోజనం లేదు కదా మన జీవితాలు సమాంతర రేఖలు. అయినా నీ మనస్సులో నేనే వున్నందుకు అదృష్టవంతురాల్ని" తృప్తిగా అంటూ అతని తల మీద చేయి వేసింది అదే సమయంలో శశిరేఖ రావటం తన సంప

పేడీమని కొట్టటం, కొట్టి గొడవ ప్రారంభించటం జరిగిపోయాయి. రామూ సర్ది చెప్పబ్బగా. అలాగ వుండిపోతాడేం. యీ శశిరేఖ యింకొకతనితో పార్కులకు అదీ వస్తుండటం వాళ్ళిద్దరూ అక్కడ ప్రేయసీ ప్రియుల్లా ప్రవర్తించటం తన కళ్ళారా విస్తోగార్చు చూసింది.

"మూడు వెళ్ళం కొట్టిన రాయిలా మాట్లాడదు. నీ వుద్యోగం తీయించకపోతే నేనూ..." ఆడపులిలా ఘర్జించింది శశిరేఖ. ఆమెకు అక్కడ డాక్టర్ రాజారావు వున్నాడనే జ్ఞానం కూడా లేకపోయింది.

"ఏమిటండీ వింతచెప్పినా అర్థం చేసుకోరు. అసలూ నేనూ చిన్ననాటి స్నేహితులం అంతకూ మా మధ్య చెడు సంబంధం ఏంలేదు మీకుమల్లే నేను భర్త చాటున మగాళ్ళతో పార్కులకీ అదీ ..." నేనిమాటలు పూర్తికాకుండానే.

"నోర్మూయ్ యూ గెటవుట్" రామూ ఘర్జించాడు

కవిత నివ్వెరపోయింది. ఏ తప్పు చేయని తనని అతని భార్య అన్ని అంటుంటే విమ్మకు నీరెత్తినట్టూరుకున్న రామూ అతని భార్య గుట్టు బయట పెట్టేసరికి విలాగు అంటున్నాడు.

బయట మనిషిని ఎవరు అనవూన పరిచినా పరవాలెదు కాని భార్య చెడ్డదైనా ఆమెను ఎవరూ ఏమీ అనకూడదని అనుకునే సామాన్య మగాడు అనిపించుకున్నాడు రామూ అనుకుంది కవిత అతన్ని ఎంత ఘనంగా వూహించుకునేది.

'మీ పద్ధతి నాకేం నచ్చలేదు సిస్టర్ వెళ్ళండి" డా. రాజారావు కోపంగా అన్నాడు.

డ్యూటీకి బయల్దేరుతున్న కవితకు 'విస్మ నస్పెండ్ చేశారట' గది గుమ్మంలోనే ఎదురయి చెప్పింది, తోటి నర్సు కమల.

"ఇందులో డాక్టరు రాజారావు కూడా కలిశాడా ఆ రామూతో" కమల బాధగా అంది

"దానికాకు, రాజారావుకు నేనేం అపకారం చేశాను" దుఃఖంతో కవితగొంతు పూడిపోయింది.

"పిచ్చిదానా. రాజారావుకు లొంగకపోవటమే అతనికి నువ్వు చేసిన అపకారం.



మార్గరెట్ థాచర్ (53) ఇంగ్లాండులో 'కన్సర్వేటివ్' పార్టీని ఘనంగా గెలిపించిన బ్రిటిష్ మహిళ-ఐదేళ్ళ క్రితమే అవుతానని చెప్పి మరీ బ్రిటిషు దేశానికి ప్రధాన మంత్రి అయింది. లేబర్ పార్టీని చిత్తుగా ఓడించిన యీమె ఆధునిక ప్రపంచంలో యీ అత్యున్నత పదవిని అలంకరించిన నాల్గవ ప్రపంచ మహిళ-తొలి బ్రిటిష్ వనిత - ఇక "లేబర్ అశాంతి"ని "ఎమ్మె"లను అధిక ధరలను ఎదుర్కోవడంలో కీ. శే. గోల్డామీర్, శ్రీమతి యిందిరాగాంధీ, శ్రీమతి సిరిమావోలలో ఎవర్ని అనుసరిస్తుందో వేచి చూడాలి! గాంధీ, మావోలు పదవీచ్యుతులైనాక ప్రపంచంలో మహిళా ప్రధాని లేని లోటును యీమె తీర్చింది!

## నా జీవితమే ఒక కథ

భార్య గుట్టు రట్టు చేయటమే రామూకు నువ్వుచేసిన అపకారం. నీ అందానికి ఈర్ష్యపడి, అసూయతో కత్తి కట్టింది శశిరేఖ. నువ్వూ నీరజా సిస్టర్ వాళ్ళల్లాగా రాజారావుకు, అలాంటి కొంతమంది కామ పిశాచాలకూ లొంగిపోయి వుంటే వాళ్ళల్లాగే నువ్వూ డ్యూటీ సరిగా చేయక్కర్లేకుండా, రోజుకోరకం సిల్కుచీర కట్టుకుని సినిమాలు చూస్తూ హాయిగా గడిపేదానివి నన్ను కురూపిని చేసి భగవంతుడు అటువంటి అవకాశం యివ్వలేదు. నువ్వు గనేశులా ఆ అవకాశాన్ని కాలదన్నుకుంటున్నావ్" కమల జీవితాన్ని కాచి వడబోసిన దానిలాగా మాట్లాడింది.

"మూడునాళ్ళ ముచ్చటయిన యీ జీవితాన్ని మనం మగాళ్ళతో తిరిగి నాశనం అయిపోవాలా?" కవిత కోపంగా అడిగింది.

"మనం ఏం నాశనం అయిపోతాం? నువ్వే చెప్తున్నావు కదా జీవితం మూడు నాళ్ళ ముచ్చట అని. అందుకే సుఖంగా దర్జాగా గడపాలి. ఆడవాళ్ళతో తిరిగిన మగాడు ఏం నాశనం అవుతున్నాడు దర్జాగా జీవితాన్ని గడుపుతున్నాడు. అలాగే ఆడది దర్జాగా బ్రతికెయ్యాలి కాని నాశనం అయిపోయానని వాపోతూంటారు యీ మగ వాళ్ళ లోకం కూడా అట్టానే అంటుంది. ఎందుకో లేదా అర్థం కాదు" ఆవేశంగా అంది కమల

"నీతి నియమాలు అందరికీ ఒక్కటే. మగాడు తిరుగుతున్నాడని ఆడది మనం చెయ్యకూడదు. ఆడది ఎంత పవిత్రంగా వుండాలనుకుంటుంది. మనం కూడా అలాగ వుండాలి అని మగవాడు మన నుండే ఆ మంచి నేర్చుకోవాలి" కవిత చెప్తూకు పోతోంది

"ఏమో బాబూ - నేను వస్తా ఆలస్యం అవుతోంది" కమల వెళ్ళిపోయింది. కవిత ఆలోచనల్లో పడిపోయింది.

రామూ భార్యకు ఆ మాత్రం సర్దిచెప్ప లేకపోయాడా. పైగా అతనూ కలుస్తాడా. రామూనే అడగాలి యిలాగ ఎందుకు చేశావ్ అని. అదే నిశ్చయంతో కవిత రామూ వున్న వార్డు చేరింది రామూవున్న గది తలుపులు సగం తెరిచి వున్నాయి లోపలనుంచి రామూ అతని భార్యల నవ్వులు, మాటలు కలగలగంగా సన్నగా వినిపిస్తున్నాయి బయటనే నిలబడిపోయింది కవిత

"పల్లు మాస్తూ నా తల దాని గుండెలకు ఆనించుకునేసరికి ఆవాక్కయిపోయి అలాగే వుండిపోయాను ఎంత గౌరవం చూడదానికి" రామూ గొంతు విని కవిత తల తిరిగినట్లయింది


"అది నెధవవేషాలేస్తూ నామీద ఎలాంటి అభాండం వేసిందో చూశావా? మీరు నన్ను నమ్మారు కాబట్టి సరిపోయింది లేకపోతే నా కాపురం ఏమయిపోయి వుండునో" మహాపతివ్రతలా మాట్లాడింది శశిరేఖ

"అందుకేగా దాన్ని గెటవుట్ అన్నాను నా భార్యని అవమాన పరిస్తే వూరుకునేంత చాతకాని వాణ్ణేంకాదు" మగవాడి పౌరుషం రామూ మాటల్లో.

"అసలు నర్సు పని చేసే వాళ్ళంతా

దేవి పిల్సు REGD.
వాడండి ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగా కాక పోయిన, బాధతో కూడిన, లేక, ఆగిపోయిన బహిష్టకు
ప్రస్తుతలోపము ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు.
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

SCIENCE has Solved the PROBLEMS
STOP GREY HAIR చిన్నవారుగా అగుపించండి. మీరు చిన్న వారైనట్లే మీకు అనిపిస్తుంది. (Feel)
Unobtainable anywhere-else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా వేళ్ళనుండి నల్లబడ్డట్లు చేస్తుంది. వెల బుడ్డి 1కి 8/. only by M. O. Advance 3 బుడ్లు Rs. 12/- by Money order Advance.
M/s. UNITED COMMERCIAL COY
Beat No. 32, Ambala Cantt. 133001 (N.I)
Correspond in English (AMW/6/79)






యింతేనుట." యీరోజా కన్నాడా భర్త. రేపు వెళ్ళినప్పుడు (ప్రక్క వీధిలోనే ఉంటున్న పాత ప్రియుడితో సినిమాలకు వెళ్ళే శశిరేఖ మహాసాధ్విలాగా మాట్లాడింది.

"అందుకే బాగా చేశాంలే. దాని ప్రవర్తన మంచిది కాదనీ, పేషెంట్లదగ్గర డబ్బు గుంజుతున్నదనీ, పని సరిగా చెయ్యదనీ రాశాంకదా. వెంటనే సస్పెండు చేశారు. అసలుద్యోగం కూడా పోతుంది" ఆనందంగా చెప్తున్న రామూ మాటలకు కవితకు వాళ్ళు తెలియని కోపం వచ్చింది. రామూ ముసుగు తొలగిపోయింది అనుకుంది ఆమె మనస్సు. "దులిపెయ్యాలి పీడ్ని" అనుకుంటూ భళ్ళున తలుపు తెరుచుకు లోపలకు వెళ్ళింది. కవితను చూడగానే భార్య చేయి వదిలి సరిగా కూర్చున్నాడు రామూ.

"ఎంత వంచకుడివి రామూ. నీకేం అపకారం చేశానని యిలాగ చేశావ్" అని అరిచింది కవిత.

"అమ్మనాయనోయ్. మమ్మల్ని చంపేస్తుందేమోనర్రోయ్" అసభ్యంగా అరచిపోగింది శశిరేఖ. దానితో అందరూ పోగై కవితను తీసుకుపోయారు అక్కడ నుండి.

కవిత వుద్యోగంపోయింది అన్నారు పెద్ద డాక్టరు వాళ్ళు.

అవినీతిగా లక్షలు సంపాదిస్తున్న వాళ్ళనీ ప్రభుత్వం ఏంచేయలేక పోతోంది కానీ, తనలాంటి అమాయకుల జీవితాల్ని బలి గొంటుంటుంది అనుకుంది కవిత.

"ఏమిటి కవితా పెంద్రగా వచ్చావ్ ?" ఆదుర్దాగా లోపలికి అడుగు పెడుతున్న సుందరాన్ని చూస్తూనే బావురుమంది కవిత.

"నా వుద్యోగం పోయిందండీ" వెక్కుతూ చెప్పింది కవిత.

ఒక్కసారిగా గతుక్కుమన్నట్లనిపించినా సర్దుకున్నాడు సుందరం.

కవితని బలవంతంగా సుందరానికి యిచ్చి పెళ్ళి చేశాడు కవిత అక్క భర్త మేనమామ అయిన రామ్మూర్తి. పెళ్ళయిన కొత్తలో సుందరాన్ని, రామ్మూర్తిని భోజనానికి పిలిచి "కవితా బంగారం లాంటి వాడు సుందరం. ఆ రామూగాణ్ని మరిచిపో" అంటూ కవితతో సుందరం ఎదురుగుండానే అన్నాడు రామ్మూర్తి. అలాగ తన భర్త

యెదురుగుండా రామ్మూర్తి ఎందుకు అన్నాడో యిప్పటికీ అర్థం కాలేదు కవితకు. ఆ రాత్రి రామూ ఎవరు చెప్పమని సుందరం బలవంతం చేశాడు. కవిత రామూ గురించి భయపడగానే చెప్పింది. కాని సుందరం ఏమీ అవలేదు అంచేత యిప్పుడామె జరిగిన విషయం స్పష్టంగా భర్తకు భయపడకుండా చెప్పేసింది.

"పోనీలే ఏదన్నా మనకుంచేనేం సరేం అనుకోనప్పుడు" భర్త మాటలతో మనస్సు కొద్దిగా తేలికం ఐంది కవితకు.

"చూశావా నే నెంత మంచివాడినో నువ్వు ప్రేమించాననుకున్న రామూ చూశావా ఎంత నీచంగా మాట్లాడడో నీ గురించి." సుందరం ఏంతో ఆదర్శవంతుడిలాగా అన్నాడు. అతని ఆ మాటలు ఆ టైములో అసందర్భంగా అప్రియంగా అనిపించాయి కవితకు.

"నీకు యిక్కడ చాలామంది డాక్టర్లు తెలుసుగదా. ప్రయివేటు ఆస్పత్రిలో ప్రయత్నించరాదూ" సుందరం కవిత యిచ్చిన కాఫీ తీసుకుంటూ అన్నాడు.

కవితకు తను కన్నెపిల్లగా కన్న కలలు గుర్తుకు వచ్చేయి. తను తాహతుకు మించని మధ్యతరగతి వాడు, తన అందానికి సరిపోయేవాడు భర్తగా రావాలనీ, లామిద్దరూ వున్నదాంట్లో సర్దుకుంటూ చిలకా గోరింకల్లా సుఖంగా జీవించాలనీ, ముత్యాల్లాంటి యిద్దరు పిల్లలతో తన జీవితం హాయిగా గడిచిపోవాలని అనుకుంది. భర్త యింటాబయటా తనకు రక్షణగా వుండాలని ఏవేవో కలలు కంది. సుందరానికి ఆ పేరు పెద్దలు ఎలాగ పెట్టారో కాని చూడ్డానికి అంద వికారంగా, గాలికి ఎగిరిపోయేటంత సన్నంగా వుండే అతనితో తన పెళ్లి అని తెలిసినప్పుడే సగం నీరు కారి పోయింది. ఆదిలోనే హంసపాదన్నట్లు భర్త కురూపే కాకుండా, చదువు లేని నిరుద్యోగి అని తెలియగానే మొదలంటా క్రుంగిపోయింది. ఏమీ ఆధారం లేకపోయేసరికి భర్త తనని నర్సు ట్రయినింగుకు పంపటం, తను నర్సు అయిననిక, కుటుంబానికి ఆధారంగా నిలవటం జరిగింది. తనకు చదువు చెప్పించినందుకు భర్తకు కృతజ్ఞురాలిగా వుంటూ వచ్చింది కవిత; ఆ కృతజ్ఞతగా తన జీతం అంతా అతని చేతిలో పెట్టేది.

"ఏమిటి అంతగా ఆలోచిస్తున్నావ్ — లేచి కాస్త పెసరట్టు వేయరాదూ." సుందరం అప్పలాంటి మాటలతో యీ లోకంలోకి వచ్చింది కవిత.

పెసరట్టు వేయటానికి లేచింది. ఏ పని చేస్తున్నా ఆమె ఆలోచన్లు కొనసాగుతూనే వున్నాయి. స్త్రీకి సమాన హక్కులు యిచ్చాం అంటున్నారు. ఎందులో యిచ్చారో ఏమో. పూర్వం భర్త కష్టపడి సంపాదించి తెచ్చియిస్తే, భార్య యింట్లో కష్టపడి అన్నీ అమర్చేది. అప్పుడు సంపాదించి తేవటం భర్త వంతు కాని యిప్పుడు చాలా చోట్ల భార్యాభర్త లిద్దరూ సంపాదిస్తున్నారు. యిద్దరూ బైట వుద్యోగాలు చేస్తున్నా, వంట యింట్లో పని యెక్కడో తప్ప భార్య ఒక్కతే చేస్తుంటుంది. తన మట్టుకు తను భర్త ఎప్పుడు వూరి నుండి వచ్చి యిక్కడ వున్నా ఆదరా బాదరా అతనికిష్టం అయినవి అన్నీ అమర్చి మరీ ఆస్పత్రికి వెళ్తుంది. అంతేకాని సుందరం ఒక్కపూట కనీసం తన మనస్సు బాగు లేనప్పుడు కూడా తను చేసిపెట్టడు సరికదా, యిది చేసిపెట్టు అది చేసిపెట్టు అంటూ ఆజ్ఞలు జారీచేస్తాడు. పోనీ ఆడదానికి ఏమయినా గౌరవం యిస్తారా అంటే అదీ లేదు. ఆఫీసుల్లోకాని ఎక్కడ కానీ ఆడది వుద్యోగం చేస్తోంది అంటే ఆమె ఆత్మాభిమానం చంపుకున్న దన్నమాటే. ఎందుకో యీ తేడాలు అనిపించింది కవితకు.

కవితా, సుందరం కలసి నాలుగైదు ప్రయివేటు ఆస్పత్రులలో ప్రయత్నించారు కవితకు వుద్యోగం కోసం అక్కడి డాక్టర్లు ఎందుకుద్యోగం పోయింది అని ఆరాలు తీసి అలాంటి వాళ్ళు మాకొద్దు అని కొందరు డైరక్టుగా, కొందరు యిన్‌డైరక్టుగాను అన్నారు. ఆఖరికి ఎలాగైతేనేం ఒక డాక్టరు తన నర్సింగ్ హోమ్‌లో రాత్రి పగలు పనిచేయాలి అని నెలకు రెండు వందలిస్తానని అన్నాడు.


"అమ్మయ్య" నవ్వుకుంది కవిత.

ఆ డాక్టరి చూపులకు పద్ధతికి భయపడుతున్న కవితకు ఆ రోజా రానే వచ్చింది. ఆరోజా అతని అత్యాచారానికి బలికాకుండా ఎలాగు తప్పించుకుందో ఆమెకే తెలియదు. యింటికి వచ్చిన కవిత వెంటనే భర్త వూరుకు ప్రయాణమయ్యింది. భర్త వున్న వూరు చేరుకునేసరికి రాత్రి ఎనిమిది దాటింది. భర్త యింటి వీధి తలుపులు వేసి వున్నాయి. తలుపు సందు గుండా దీపపు వెలుతురు కనిపిస్తోంది. తలుపు సందులో నుండి చూసింది కవిత.

మంచంమీద వల్లగా లావుగా వున్న ఒకామె పడుకుని వుంది. చంటి పిల్లకు పాలు కాబోలు యిస్తోంది. ఆమె సుందరం మేనకోడలు కదూ. సుందరం ఆమె ప్రక్కనే మంచం మీద అలాగ కూర్చున్నాడేమిటి అనుకుంది కవిత.

"ఏమండీ! అది ఎప్పుడైనా యిక్కడకు వస్తే మన గురించి చెబితే" పార్వతి అంటోంది. తను విన్నది నిజమేనా అనుకుంది కవిత.

తన పెళ్లికి సుందరం, అతని తల



# సామెతల కథలు

## భగీరథ ప్రయత్నం

అష్ట కష్టాలూ పడి ఒక పనిని సాధించినప్పుడు, యీ పలుకుబడిని ఉపయోగిస్తుంటాం.

సగరుని పుత్రులు మొత్తం అరవై వేల ఒకరు. వీళ్ళు చాలా దుర్మార్గులు. వీళ్ళ దుండగాలను భరించలేక, దేవతలు బ్రహ్మతో, వాళ్ళ దుండగాలను గురించి మొర పెట్టుకున్నారు. ఆ దుండగీడులనుండి కాపాడతానని దేవతలకు బ్రహ్మ అభయం యిచ్చాడు. దాని కనుగుణ్యంగా ఒక పన్నాగాన్ని పన్నాడు బ్రహ్మ. ఆ పన్నాగం ప్రకారం, సగరుని యాగాశ్వం, సముద్రతీరాన పరుగెత్తుతూ, సముద్రంలోకి దిగగానే, సముద్రం ఎండిపోవాలి. అలాగే ఆ యాగాశ్వం, సముద్రంలోకి దిగింది. సముద్రం ఎండిపోయింది.

అప్పుడు బ్రహ్మ పన్నాగం ప్రకారం, ఇంద్రుడు వాయువును పిల్చి, ఆ గుర్రాన్ని తీసుకెళ్ళి కపిలుని ఆశ్రమములో చేర్చమని చెప్పాడు. వాయువు అలాగే చేశాడు. తరువాత సగరుని పుత్రులకు, యీ అశ్వము, కపిలముని ఆశ్రమములో ఉన్నట్లు తెల్సింది. ఆ ఆశ్రమానికి వెళ్ళి, వాళ్ళు నానాగొడవ చేసారు. కపిలమునికి కోపం వచ్చింది. కళ్ళు తెరిచాడు. తపోభంగం కల్గినందుకు, కనుచూపుతోనే వాళ్ళనందరనూ భస్మం చేసాడు. అలా బ్రహ్మ, దేవతలకు యిచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు.

వాళ్ళ మనుమడే భగీరథుడు. ఇతడు నారాయణుడిచ్చిన వరప్రసాదం. ఇతడు తన పితరులైన సగర పుత్రుల వృత్తాంతమంతా విని, విచారించి, వారినందర్నీ దివికి పంపి తనకర్తవ్యాన్ని నెరవేర్చాలనుకొన్నాడు. బ్రహ్మను ఆరాధించాడు. బ్రహ్మద్వారా భగీరథుడు, తన ధర్మం తప్పక, యిష్టము వచ్చిన రీతిని 'జీవించునట్లు' వరం పొందాడు. తరువాత గంగను ప్రార్థించాడు. గంగ ప్రత్యక్షమై ఒకవరం కోరుకోమన్నది. గంగను, భూలోకానికొచ్చి, తన పితరులను పునీతులను చేయమని వేడుకొన్నాడు. ఆమె అంగీకరించింది. కాని ఆమె దివి నుండి భువికి దిగి వచ్చేటప్పుడు, ఆ భారాన్ని, శివుడొక్కడే భరించగలడనీ, మరొకరికి అసాధ్యమనీ, కాబట్టి శివుడ్ని ప్రార్థించమనీ, భగీరథుడికి సలహా యిచ్చింది. భగీరథుడు అలాగే ఈశ్వరుని ప్రార్థించాడు. శివుడు కూడా కనికరించి అంగీకరించాడు.

గంగ ఆకాశంనుండి, శివుని శిరంపై బడి, అక్కడనుండి భూమిపైకి జారింది. ఆమెను భగీరథుడు సగరుని పుత్రులు భస్మమైన స్థలానికి తీసుకునిపోతుండగా, దోవలోఉన్న జహ్నుని యాగ స్థలాన్నికూడా గంగ ముంచివేసింది. కోపంతో జహ్నుడు గంగను తన పుక్కిట పట్టాడు. మరల భగీరథుడు, జహ్నుని వేడుకొని గంగను విడిపించుకుని, తన పితరులు బూడిదై ఉన్న స్థలానికి తీసుకెళ్ళాడు. ఆ పవిత్ర జలం తగలగానే, సగరపుత్రులు స్వర్గానికి వెళ్ళారు. ఇది కథ. యీ కథ పైనుంచి వచ్చినదే యీ పలుకుబడి.

*— పద్మావతీ గంగాధర్.*

## నా జీవితమే ఒక కథ

దండ్రులు, విధవాడబడుచు ఆమె కూతురు పార్వతి వచ్చారు. అప్పుడు సుందరం అతని తల్లిదండ్రులు లక్ష్మీపురంలో వుండేవారు. పెళ్ళయిన కొత్తలో తను, సుందరం అతని తల్లితండ్రులు అక్కడే కొంతకాలం వున్నారు. తరువాత తను నర్సు ట్రయినింగులో చేరటం, సుందరం వాళ్ళు అక్కడి యిల్లు అమ్మేసి వాళ్ళక్కగారి వూరు వెళ్ళటం జరిగాయి. తనెప్పుడూ అతని అక్కగారి వూరు అయిన ఇక్కడికి రావలసిన పరిస్థితి రాలేదు. అటువంటి పరిస్థితి రానీయకుండా సుందరం జాగ్రత్త పడ్డాడేమో. అనుకుంది కవిత.

"ఏమిటి మాట్లాడరు దానికి పిల్లలు పుడితే దానితో మీరు వెళ్ళిపోతే" సందేహం వెలిబుచ్చింది పార్వతి.

"ఆడదాని వనిపించుకున్నావ్ పారూ — యిప్పటిదాకా దానికి పిల్లలు పుట్టకుండా జాగ్రత్త పడలేదా. నీకు యింకొక కాన్పయితే మనకు ముగ్గురవుతారు. అప్పుడు ఆపరేషను చేయించేసుకోమా" పార్వతి ముఖం తనవైపుకు తిప్పుకుంటూ అంటున్నాడు సుందరం.

మనం స్థిరపడేదాకా పిల్లలు వద్దు కవితా అని అతను జాగ్రత్త పడుతున్నది యిందుకన్నమాట అనుకున్నది కవిత.

"నీకు దాని భయం చాలా వున్నట్లుంది. దాని మామకు మొదట్లోనే చెప్పాను. మా అక్క కూతురు పుడగానే నామీద అధారిటీ సంపాదించుకుంది అని 'పర్వాలేదు కవితని చేసుకో. కాని యీ విషయం కవితకు తెలీనివ్వకు. ఆమెను మెల్లిగా నర్సు ట్రయినింగుకు పంపు. ఆమె సంపాదిస్తుంటుంది!' అన్నాడు. అతనా సలహా చెప్పినందుకు కవితకు వుద్యోగం అయ్యేక కొంత కమీషన్ యిచ్చాను అది వేరే సంగతి. యిప్పుడు చూడు కవిత దగ్గర నుండి నెలకు జీతంలా డబ్బు పట్టుకవస్తున్నా. అదీ, నేను చిల్లరకొట్టు మీద సంపాదించినదీ అంతా నీ చేతిలోనే పెడుతున్నాకదా. యీ యిల్లు నీ పేర వుంది. నేను పెట్టిన చిల్లరకొట్టు నీపేర వుంది. ఇద్దరు పిల్లలున్నారు. యింకే మన పెళ్ళి రిజిస్ట్రాఫీసులో దాని పెళ్ళికంటే ఒక నెలముందరే అయింది. అందుకని భార్యగా సర్వహక్కులూ నీకే వున్నాయి. ఏ నాటికైనా అది నీకు వూడిగం చేయాల్సిందే. అంతకంటే విలువ ఎవడికో ప్రేమించిన దానికి నే నెందుకిస్తాను." పార్వతి బుగ్గలు నిమురుతూ గర్వంగా చెప్తున్న సుందరం మాటలకు పార్వతి నవ్వుతుంటే, కవిత మనస్సు కుతకుత వుడికిపోయింది, సుందరం ఎంత మోసగాడు. తనకు తెలిసినవాళ్ళు 'మీ ఆయన ఎంత మంచివాడు! నిన్నో ట్రయినింగ్‌కు పంపి అర్జునా పరురాలిని చేశాడు.' అంటుంటారు. తనూ లోగడ అలాగే అనుకుంది కాని యిప్పటికి తెల్సింది అతను స్వార్థంకోసం చదువు చెప్పించాడని.

పార్వతి విలాగ నవ్వగలుగుతోంది. మగవాడు ఆడదాన్ని పతనం చేస్తుంటే ఆడది ఆ పతనాన్ని ప్రోత్సహిస్తూంటుందే తప్ప కనీసం సానుభూతి కూడా చూపదు. ఏంలోకం అనుకోకుండా వుండలేక పోయింది కవిత. సరే సుందరాన్ని తనమీద పగ. కాని

(36వ పేజీ చూడండి)

# నా జీవితమే ఒక కథ

(18 వ పేజీ తరువాయి)

రామ్మూర్తి తన్నెందుకు గోతిలోకి తోయాలి. అక్క యింటికి వెళ్ళి నిలబెట్టి అడగాలి. అక్క ఎదురుగుండా అతన్ని కడిగేయాలి. సుందరం యింటి తలుపు తట్టకుండానే వెనుదిరిగి అక్కగారి వూరికి బయల్దేరింది కవిత.

"మధ్యన నా మొగుడ్నెందుకు కంటావ్, నీ రాత అలాగవుంది. నీ బుద్ధి తిన్నగావుంటే సుందరం బాగానే చూసి వుండేవాడు. వెధవ పేరుతో వుద్యోగంపోగొట్టుకున్నావ్." బావ రామ్మూర్తిని 'యిలాగ ఎందుకు చేశావ్' అని అడుగుతుంటే కవిత అక్క లక్ష్మీకాంతం ఎదురు తిరిగి తననే అంటుంటే కవిత నివ్వెర పోయింది. యింక అక్కడ ఒక్క క్షణం కూడా వుండలేక వెనక్కి తిరిగింది. స్వంత అక్క కూడా యిలాగ మాట్లాడింది! తను వచ్చేస్తుంటే కనీసం వుండమని కూడా అనలేదే. ఏం చేయాలి ఎక్కడికి వెళ్ళాలి. రైలు స్టేషనులో కూర్చున్నదన్న మాటే కాని కవితకు ఏం చేయాలో పాలు పోవటం లేదు.

"మీ అక్క తిట్టినంతమాత్రాన యిలాగ వచ్చేస్తావా?" రామ్మూర్తి గొంతు వినిపించటంతో తల పైకెత్తింది.

"నావల్ల నీ జీవితం పాడయినందుకు నాకు బాధగానే వుంది. తిరిగి నేనే నీ జీవితం బాగుచేస్తాను. నీకు ఆధారం కల్పిస్తాను" రామ్మూర్తి అన్నాడు.

"మామయ్యా" అతని ఆ మాటలతో దుఃఖమో తెలియదు ఆనందమో తెలియదు కాని కవిత కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి.

"అవును కవితా. ఆ వెధవ సుందరంగాడి దగ్గర ఏముంది నేను నీకు అన్ని సౌకర్యాలతో యిల్లు వాకిలి ఏర్పాటు చేస్తాను. మీ అక్కతో నాకు సుఖం లేదు ఆమె యిక్కడ వుంటుంది. ప్రక్కవూళ్ళో నువ్వు వుందువుగాని. నేనే నీ భర్త ననుకో. సుఖంగా వుందు."

రామ్మూర్తి చివరి వాక్యాలు వినటంతోనే చివ్వున తలెత్తింది కవిత.

"ఛీదా నీ మొహం. పో అవతలికి" అది రైలుస్టేషను అన్న సంగతి కూడా మరిచి అరిచింది గట్టిగా. అంత వరకూ చెప్పి శ్రద్ధగా వింటున్న భర్త ముఖంలోకి చూసింది జ్యోతి.

"అబ్బ నిజంగా కథలాగేచెప్పావ్ జ్యోతి. వింతయినా రచయిత్రివి కదా" కుమార్ జ్యోతి ముంగురులు సరిచేస్తూ అన్నాడు.

"తర్వాత చెప్పనీయండి." జ్యోతి కుమార్ కళ్ళల్లోకి చూస్తూ అంది.

"తర్వాత కథ కేముంది. నేను చెప్పగలను. యింత దాకా ఆ కథ చీకటి బాటేది ఆ తర్వాత అంతా వెలుతురే కదా. ఆ తర్వాత కవిత అనబడే యీ జ్యోతి హైదరాబాద్ రావటం, అక్కడ యీ కుమార్ కారుక్రింద పడబోయి రక్షింపబడటం, కుమార్ మనస్సు దోచుకోవటం, అక్కడ నుండి సుఖాంతమైన ప్రేమకథ అవటం జరిగింది. అవునా, జ్యోతినిదగ్గరగా తీసుకుంటూ అన్నాడు కుమార్.

"అవునండీ మీతో పెళ్ళయ్యేవరకూ యీ మగాళ్ళంతా మోసగాళ్ళు అనుకునేదాన్ని — లేకపోతే నా నేను చెప్పాను చూడండి ఆ మొగాళ్ళంతా కూడా నన్ను కబళిద్దామనే అనుకున్నారు కదా నిజంగా మీరు నన్ను రక్షించారు." ఆరాధనగా కుమార్ కళ్ళల్లోనికి చూసింది జ్యోతి.

"పిచ్చిపిల్లా. ఆ మొగాళ్ళు నిన్ను కబళిద్దామని అనుకున్నారే అనుకో, మరి శశిరేఖ, పార్వతి మీ అక్కలాంటి వాళ్ళు రక్షించ ప్రయత్నించవచ్చును కదా. వాళ్ళు కూడా నిన్ను కబళించటానికి ప్రయత్నించారు కదా. అంచేత మంచీ, చెడు అందరిలో నూ వుంటాయి. యింతకీ రామ్మూర్తి నీ కలాగ ఎందుకు చేశాడంటే అతను నిన్ను పొందుదామని. కాని తానొకటి తలిస్తే, అన్నట్లు నువ్వు ఒక పెద్ద బిజినెస్ మేన్, అందగాడు యువకుడు అయిన యీ కుమార్ కు భార్యవయి, ముచ్చటయిన ముగ్గురు పిల్లలతో సుఖంగా వున్నావు" భార్య ఒడిలో తల పెట్టుకు పడుకుంటూ అన్నాడు కుమార్.

"వాళ్ళెండిబాబూ యీ కబుర్లు. నేను అర్జంటుగా ఒక కథ వ్రాయాలి లేవండి." జ్యోతి అతని తలను తీయబోయింది.

"యింకా వేరే కథెందుకోయ్—యిప్పుడు చెప్పావ్ చూడు. ఆ నీ జీవితమే ఒక కథగా వ్రాసెయ్" కుమార్ హాస్యంగా అన్నాడు.

"అవునండోయ్, నా జీవితమే ఒక కథగా వ్రాస్తాను" హుషారుగా లేచింది జ్యోతి.


దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మదరాసు, 17

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధవైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర బలముండు (?), నరముల బలహీనత, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, నాక 551,
మారుతీ సిద్ధవైద్యశాల, తెనాలి.

బ్రాంచి: 28, నార్త్ ఉస్మాన్ రోడ్, మద్రాసు-17

WHEN NATURE FAILS

New ఎటువంటి ఎత్తు, పొడుగు కాగలరు
H Super (2 నుండి 8 అం. ఎదుగు పూర్తి)
eight (For Super Heightness)
విరాసౌ ఔషధము వెంగదం మునుపం ప్రయత్నించి ఫలితం పొందని వారు HYTEX ఉపయోగించండి. పరిమిత వయస్సు లేదు స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people.
1 Phail (20 T A B S.) Rs 7-50 advance By M O 3 Phails (60Tabs) Rs. 15/ money order by advance.
M/S. VICTORIA COMMERCIAL COY.,
Beat No. 1. Ambala Cantt-133001 (N.I.)
Corresponding English (AMW/6/79)

"వరుడు వధువు"
ఆంధ్ర బ్రాహ్మణ, నియోగిశాఖకు చెందిన వుద్యోగముగల, 35 సం॥రాల వరుడు కావలెను. అదే శాఖకు చెందిన గవర్నమెంటు వుద్యోగము వున్న వరునకు 27 సం॥రాల వధువు కావలెను మార్పిడి విధానమైనను ఫరవాలేదు. కట్న ప్రశక్తి లేదు. అన్ని వివరములతో ఈ క్రింది అడ్రసుకు ఫొటోతో వ్రాయండి
బాక్సు నెం. W. 130
C/o ఆంధ్ర పత్రిక వారపత్రిక,
గాంధీనగరం, విజయవాడ—3.